# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 6

శనివారం, జూన్ 24, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేడు, రేపు వర్షాలు



**ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం**

హైదరాబాద్, నల్లగొండ,, జూన్ 23 : రాష్ట్రంలో శని, ఆదివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు నిజామాబాద్ వరకు విస్తరించాయని తెలిపింది. రాగల ఒకటి రెండు రోజుల్లో తెలంగాణ అంతటా నైరుతి రుతుపవనాలు విస్తరించే అవకా?శం ఉందని పేర్కొంది. శని, ఆదివారాల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గడిచిన 24 గంటల్లో రంగారెడ్డి జిల్లా మంచాలలో 55.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తెలిపింది. ఇక శుక్రవారం నిర్మల్ జిల్లా మండాలో రాష్ట్రంలోనే అత్యధిక పగటిపూట ఉష్ణోగ్రత 40.7 డిగ్రీలు నమోదు అయింది.

# తెలంగాణ.. అమర వీరులకు అసలైన నివాళులివేనా

**ప్రభుత్వ వైఖరిపై మేధావి వర్గాల్లో వ్యతిరేకత.. స్మారక స్థూపంలోనూ కనిపించని అమరుల పేర్లు**

**ఆర్థిక సాయం విషయంలోనూ.. లోపాలు**

**కేసీఆర్ మాత్రమే తెలంగాణ ఉద్యమ నేత**

**కాదంటున్న పలు వర్గాలు**



హైదరాబాద్, జూన్ 23 (వాయిస్ టుడే): ఆరు వేల మంది కళాకారులు.. నృత్యగీతాలు, లేజర్ షో సందడి.. ఆకట్టుకునే నిర్మాణ శైలి.. దానిపై మీడియాలో ప్రత్యేక కథనాలు.. ఇలా ఎంతో హంగు, ఆర్భాటాలతో జరిగిన తెలంగాణ అమర వీరుల స్మారక స్థూపం ఆవిష్కరణ.. అమర వీరులందరికీ సమ ప్రాధాన్యం ఇచ్చే విషయంలో తెలంగాణ ప్రభుత్వ వైఖరిపై మేధావి వర్గాల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా తాను లేకపోతే తెలంగాణ వచ్చేది కాదు అనే కేసీఆర్ ధోరణిపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది.

### తెలంగాణ ఉద్యమం.. దశాబ్దాల చరిత్ర, ఆకాంక్ష..

తెలంగాణ ఉద్యమం విషయంలో మేధావి, విద్యా వర్గాలు చేస్తున్న ప్రధాన విమర్శ.. తన వల్లే తెలంగాణ ఉద్యమం నడించిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం సరికాదు అనేది. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష, ఉద్యమానికి దశాబ్దాల చరిత్ర ఉందని.. 1960లలో పలు ఉద్యమాలు పోరాటాలు జరిగాయని.. ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా అప్పట్లోనే పోరాడిన వారు ఎందరో ఉన్నారని ఆ విషయాన్ని మరవకూడదని.. పలువురు విద్యావేత్తలు, సామాజికవేత్తలు అంటున్నారు. రావి నారాయణ రెడ్డి, సుందరయ్య, సురవరం ప్రతాప్ రెడ్డి వంటి పలువురు నేతలు విశాలంధ్రాకు వ్యతిరేకంగా.. ప్రత్యేక తెలంగాణ కోసం పలు రకాలుగా ఉద్యమించిన విషయాన్ని గుర్త చేస్తున్నారు. ఆ తర్వాత కాలంలోనూ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ప్రజా సమితి పేరుతో పార్టీ పెట్టిన విషయాన్ని, ఆయన ఆధ్వర్యంలో జరిగిన తొలి యువజన ఉద్యమాన్ని కూడా ఉదహరిస్తున్నారు. ఆయనకు సమకాలీలనులుగా ప్రొ“ జయశంకర్ వంటి పలువురు మేధావులు తమకు అనుకూలమైన రీతుల్లో తెలంగాణ ప్రజలను, యువతలో చైతన్యం తీసుకొచ్చి.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో వారిది కీలక పాత్రగా ఉండేలా కృషి చేశారని పేర్కొంటున్నారు.

### మలి దశలోనూ మరెందరో..

మరోవైపు.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భానికి ముందు కాలంలో.. మలి దశ ఉద్యమంలోనూ.. వేలాది మంది యువత.. విద్యావేత్తలు, సామాజిక ఉద్యమకారులు పాల్పంచుకున్న విషయం తెలిసిందే. 2009 నుంచి 2014 మధ్య కాలంలో జరిగిన పలు నిరసన కార్యక్రమాల్లో ఒక పార్టీతో సంబంధం లేకుండా అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని.. ఇందులో అప్పటి పాలక కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం ఉన్నారని.. వీటికి తలొగ్గే.. కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఎ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు ఆమోదం తెలిపిన విషయాన్ని కేసీఆర్ మర్చిపోకూడదని పేర్కొంటున్నారు. కానీ.. స్వతహాగా రాజకీయ నాయకుడైన కేసీఆర్ నాటి ఉద్యమ ఫలాన్ని తన క్రెడిట్‌లో వేసుకుని.. రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నట్లు భావించాలని ఆయన ధోరణిని పరిశీలిస్తున్న సామాజిక వేత్తలు పేర్కొంటున్నారు. 'రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ఇదే సమయంలో వ్యతిరేక సెగ కేసీఆర్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వీటిని తట్టుకోవాలంటే.. తాను తప్ప తెలంగాణను నడిపించే వారు మరెవరూ లేరు అనే అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించడం ఎజెండాగా ఆయన అడుగులు పడుతున్నాయి' అని కేసీఆర్ వైఖరిపై విశ్లేషకులు అంటున్నారు. అంతేకాకుండా.. టీడీపీకి రాజీనామా చేసి 2001లో టీఆర్ఎస్ ఏర్పాటుకు కూడా ప్రత్యేక కారణాలున్నాయని.. అప్పట్లో ఆయనకి పార్టీలో సముచిత ప్రాధాన్యం లభించి ఉంటే టీఆర్ఎస్ ఏర్పడేదా? అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది.

### అమర వీరుల గుర్తింపు.. లోపభూయిష్టం..

మరోవైపు.. తెలంగాణ మలి దశ ఉద్యమంలో పాల్గొని ఆత్మాహుతులకు పాల్పడడం, నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ప్రాణాలు కోల్పోయి.. అమర వీరులుగా మారిన వారిని గుర్తించే విషయం కూడా లోపభూయిష్టంగా ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. వేయి మందికి పైగా యువత బలిదానాలు చేస్తే.. 650 మందిని మాత్రమే అమర వీరులుగా గుర్తించడం సరికాదని.. అంతేకాకుండా.. ఇలా గుర్తించిన వారిలోనూ పలువురి వివరాలు ఇప్పటి వరకు తెలుసుకోకపోవడంలోనే కేసీఆర్ ప్రభుత్వ చిత్తశుద్ధి ఏపాటిదో? అర్థమవుతోందని అంటున్నారు. అంతేకాకుండా.. ఉద్యమ పార్టీని ఫక్తు రాజకీయ పార్టీగా మార్చి కుటుంబ పాలన సాగిస్తున్న కేసీఆర్ ధోరణి సరికాదని.. తెలంగాణ ఏర్పాటులో పాల్పంచుకున్న వారందరికీ సాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ఓయూ నేతలు దూరం..

తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో చిరునామాగా మారిన.. ఉద్యమాలకు పుటిగడ్డగా పేరొందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులను అమర వీరుల స్మారక స్థూపం ఆవిష్కరణకు దూరంగా పెట్టడంపైనా విమర్శలు వినిపిస్తున్నాయి. ఉస్మానియా విద్యార్థులే తిరగబడకుండా ఉంటే.. ఆనాడు కేసీఆర్ నిరాహార దీక్ష ఖమ్మంలోనే ముగిసేదని.. కానీ ఓయూ విద్యార్థుల ఒత్తిడితోనే కేసీఆర్ నిరాహార దీక్ష, ఉద్యమం కొనసాగిన విషయాన్ని పలువురు సామాజిక వేత్తలు గుర్తు చేస్తున్నారు.

### ఒకరిద్దరకి మేలు చేస్తే సరిపోతుందా?

ఇదిలా ఉండగా.. తెలంగాణ మలి దశ ఉద్యమంలో మొట్టమొదట ఆత్మాహుతి చేసుకున్న యువకుడు శ్రీకాంతాచారి తల్లికి ఎమ్మెల్సీ పదవి ఇస్తున్నారనే వ్యాఖ్యలు బలంగా వినిపిస్తున్నాయి. అయితే.. ఆమెకు పదవి ఇవ్వడంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని.. కానీ ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఆరు వందలకుపై అమరులు ఉన్నారని.. వారందరికీ ఎలా సాయం చేస్తారని ప్రశిస్తున్నారు.

- మిగతా 2వ పేజీలో



## ఢిల్లీ టూర్ మతలబేంటి?

**విపక్షాల భేటీ రోజే హస్తినకెళ్లిన కేటీఆర్**

**బీజేపీ నేతలు, కేంద్ర మంత్రులతో భేటీ.. ప్రతిపక్షాల సమావేశంపై విమర్శలు**

**నేడు అమిత్ షాను కలిసే అవకాశం హామీలు కోరి.. నెరవేర్చలేనదని ప్రజల్లోకి తీసుకెళ్లడానికా? రాజీ మార్గమా?**

హైదరాబాద్, జూన్ 23 (వాయిస్ టుడే): ఓవైపు కాంగ్రెస్ సహా దేశంలోని పలు ప్రతిపక్ష పార్టీలు బిహార్ లోని పట్నాలో సమావేశమవుతున్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాడేందుకు కార్యాచరణపై చర్చించుకుంటున్నాయి. మరోవైపు బీజేపీపై నిన్నమొన్నటి దాకా రంకెలు వేసిన తెలంగాణ సీఎం కేసీఆర్ కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. రాష్ట్ర మంత్రి హోదాలో ఢిల్లీకి వెళ్లారు. రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు వెళ్లారంటూ బీఆర్ఎస్ వర్గాలు ప్రకటనలు చేసినా.. సంకేతాలు మాత్రం అందుకు విరుద్ధంగా వస్తున్నాయి. కేటీఆర్ మూడు రోజుల పాటు జరపనున్న ఢిల్లీ పర్యటనలో బీజేపీ అగ్రనేత, హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. అయితే, గతంలో కేటీఆర్ పలుసార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్లి కేంద్ర మంత్రులను కలిసినా.. అమిత్ షాతో మాత్రం భేటీ కాలేదు. చాలా, రోజుల తర్వాత ప్రస్తుతం ఆయనను కలవనున్నారు. తొలి రోజు రాజ్ నాథ్ సింగ్ ను కలవడం కూడా జరిగింది. ఆ తరువాత దీనిపై మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. పనిలో పనిగా విపక్షాల

- మిగతా 2వ పేజీలో

## 2న ఖమ్మం రానున్న రాహుల్!

### కుదరకపోతే మరుసటి రోజు రాక..

**భట్టి పాదయాత్ర ముగింపు సభకు కాంగ్రెస్ అగ్ర నేత.. ఆ రోజే పొంగులేటి, జూపల్లి చేరిక**



హైదరాబాద్, జూన్ 23 : ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ వచ్చే నెల 2న ఖమ్మం వచ్చే అవకాశం ఉంది. పీపుల్స్ మార్చ్ పేరుతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర ముగింపు సభకు ఆయన హాజరుకానున్నారు. అదే సభలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతోపాటు వారి అనుచరగణం రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఒకవేళ రాహుల్ పర్యటన ఆ రోజు వీలుకాకపోతే మరుసటి రోజున (జూలై 3న) సభ నిర్వహించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు

- మిగతా 2వ పేజీలో



# బీజేపీపై ఉమ్మడి పోరు

**ఏకతాటిపైకి 15 ప్రతిపక్షాలు.. వచ్చే ఎన్నికల్లో ఢీ**

**కాంగ్రెస్ పార్టీతో కలిసి నడిచేందుకు సిద్ధం**

**పట్నా సమావేశంలో చరిత్రాత్మక నిర్ణయం**

**హస్తం బలంగా లేని రాష్ట్రాల్లో కొత్త ఊపు**

**మార్పునకు సంకేతం: ఎన్సీపీ చీఫ్ పవార్**


**కాంగ్రెస్ బలంగా ఉన్నచోట మద్దతు: మమత**

**మోదీ.. సంపదను ఒకరిద్దరికి దోచిపెట్టారు**

**పట్నాలో కాంగ్రెస్ శ్రేణుల భేటీలో రాహుల్**

న్యూఢిల్లీ, జూన్ 23: పట్నా వేదికగా ప్రతిపక్షాలు కదనభేరి మోగించాయి.. ఎన్నికల్లో కమలనాథులను కలిసికట్టుగా ఎదుర్కొంటామని ప్రతినబూనాయి.. ఉమ్మడి ఎజెండా నిర్దేశించుకుంటామని.. విభేదాలు పక్కనపెట్టి రాష్ట్రాల వారీగా వ్యూహాలతో పోరాడతామని స్పష్టం చేశాయి..! మరోసారి భేటీ అయి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని ప్రకటించాయి.. మొత్తమ్మీద "బీజేపీని ఎదుర్కోవాలంటే ప్రాంతీయ స్థాయిలో విభేదాలను పక్కనపెట్టాల్సిందే. సంఘటితంగా పోరాడడం తప్ప మరో గత్యంతరం లేదు. ఈ క్రమంలో 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడిగా కదలాల్సిందే" అని కాంగ్రెస్ సహా 15 ప్రతిపక్ష పార్టీలు చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాయి. బిహార్ రాజధాని పట్నాలో ఆ రాష్ట్ర సీఎం, జనతాదళ్ (యు) అధినేత నీతీశ్‌కుమార్ నేతృత్వంలో శుక్రవారం జరిగిన ప్రతిపక్షాలసమావేశంలో 15 పార్టీల నుంచి 32 మంది నాయకులు పాల్గొన్నారు. బీజేపీని కలిసి ఎదుర్కొంటామని.. కాంగ్రెస్‌తో నడిచేందుకు సిద్ధమని అన్ని పార్టీలు పేర్కొన్నాయి. ఇదే కోణంలో కాంగ్రెస్ బలంగా ఉన్నచోట ఆ పార్టీకి మద్దతు ఇద్దామని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రతిపాదించడం గమనార్హం. ఈ పరిణామం హస్తం బలంగా లేని రాష్ట్రాల్లో మేలు

- మిగతా 2వ పేజీలో



## కేటీఆర్ ఢిల్లీ టూర్ రహస్యాలను త్వరలో వెల్లడిస్తా

**ఏడెనిమిది మంది నేతలు బీజేపీలో ఇమడలేకపోతున్నారు**

**చర్లపల్లి జైళ్లో కేసీఆర్ కుటుంబానికి.. డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తాం: రేవంత్**

మేడ్చల్/శామీర్‌పేట, జూన్ 23: కేటీఆర్ ఎన్నడూ లేనిది ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కలవడానికి వెళ్లారని, ఇందులో ఉన్న రహస్యమేంటో రెండుమూడు రోజుల్లో ఆధారాలతో సహా తాను వెల్లడిస్తానని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇటీవల ఐటీ తనిఖీలు జరిగిన ఓ కంపెనీలో కేటీఆర్‌కు భాగస్వామ్యం ఉందని, అందుకే ఆయన అమిత్‌షాను కలవడానికి వెళ్లారని చెప్పారు. సిద్ధాంతాల పట్ల నమ్మకమున్నవారు బీజేపీలో ఇమడలేరని, ఆ పార్టీలో చేరిన ఏడెనిమిది మంది నేతలు ప్రస్తుతం ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేసీఆర్‌కు గుణపాఠం చెప్తామని బీజేపీలో చేరిన వారు ఏమీ చేయలేకపోతున్నారని పేర్కొన్నారు.

మేడ్చల్ జిల్లా తూంకుంటలో, మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్‌లో కుమ్మరి ఎల్లవ్వ అనే మహిళకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో కట్టించిన ఇంటి గృహ ప్రవేశానికి వెళ్లిన సందర్భంగా రేవంత్ మాట్లాడారు. గతంలో రచ్చబండ కార్యక్రమంలో భాగంగా లక్ష్మాపూర్‌కు వెళ్లానని, 6 ఫీట్ల ఎత్తులో రోడ్డు ఉండగా.. దానికింద ఎల్లవ్వ ఇల్లు ఉందన్నారు. రోడ్డు బాధితులకు న్యాయం చేయాలని స్థానిక ఎంపీగా తాను కలెక్టర్‌కు చెప్పినా పట్టించుకోలేదన్నారు. తమ పార్టీ నాయకులకు చెప్పి ఎల్లవ్వకు ఇల్లు కట్టించామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎల్లవ్వ

- మిగతా 2వ పేజీలో





# తెలంగాణ.. అమర వీరులకు అసలైన నివాళులివేనా

(మొదటి పేజీ తరువాయి)

వీటిపై దృష్టి పెట్టకుండా.. ఒకరిద్దరికి మేలు చేస్తే సరిపోతుందనే వైఖరి సరికాదని పేర్కొంటున్నారు.

**మేధావులకు దక్కని ప్రాధాన్యం..**

మరోవైపు.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 21 రోజుల పాటు రాష్ట్రమంతటా జరిగిన సంబురాల్లో.. తెలంగాణ ఆవిర్భావానికి కృషి చేసిన మేధావులకు సరైన ప్రాధాన్యం దక్కలేదనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ.. అధికారులు కేసీఆర్ భజనకు వీటిని వేదికగా మార్చుకున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**విజయమే లక్ష్యం..**

మొత్తంగా కేసీఆర్ తాజా వైఖరి, అమర వీరుల స్మారక స్థూపం ఏర్పాటు వంటి విషయాలను పరిశీలిస్తే.. వచ్చే ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా ఆయన కదులుతున్నారనేది స్పష్టమవుతోందని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీస్తున్నట్లు పలు సర్వేల్లో తేలిన నేపథ్యంలో.. హ్యాట్రిక్ విజయం సాధించేందుకు కేసీఆర్ శత విధాలా ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. ఈ క్రమంలోనే గత తొమ్మిదేళ్లుగా గుర్తుకు రాని అమర వీరులను ఇప్పుడు స్మరించుకుంటున్నారని.. అదే విధంగా గతంలో ఎన్నడూ లేని రీతిలో క్షేత్ర స్థాయి పర్యటనలు సాగిస్తూ.. పార్టీకి అవరోధాలు కలగకుండా అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు.

ఏది ఏమైనప్పటికీ.. ఇప్పటి వరకు ఏ విషయంలోనైనా.. ఎలాంటి సమస్యనైనా.. ఎంతటి వ్యక్తులనైనా బేఖాతరు చేయని..కేసీఆర్.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఒత్తిడికి గురవుతున్నారే వ్యాఖ్యలు సైతం వినిపిస్తున్నాయి.

# కేటీఆర్ ఢిల్లీ టూర్ రహస్యాలను త్వరలో వెల్లడిస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఇల్లు మాదిరిగానే రాష్ట్రంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని, చర్లపల్లి జైల్లో కేసీఆర్ కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తామని చెప్పారు. కాగా, తూంకుంటలో జరిగిన సమావేశంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రాంచందర్‌యాదవ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు యువకులు, మహిళలు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెసలో చేరారు.

కేసీఆర్ నివాళిలో కృత్రిమ భావన: రేవంత్

అమరులకు కేసీఆర్ నివాళిలో అడుగడుగునా కృత్రిమ భావన కనిపించిందని, ఆ కుటుంబాలకు సత్కారాల నుంచి ఎలక్ట్రానిక్ కొవ్వొత్తుల ప్రదర్శన వరకు నిజాయితీ కొరవడిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎందరో ద్రోహులను అందలం ఎక్కించిన కేసీఆర్.. అమరుల కుటుంబాల కోసం ఒక్క ఎమ్మెల్సీ పదవైనా ప్రకటిస్తారేమోనని తెలంగాణ సమాజం ఆశించిందని ట్వీట్ చేశారు.




# తెలుగు రాష్ట్రాల్లో ఉచితంగా క్యాన్సర్ గుర్తింపు పరీక్షలు

## చిరంజీవి చారిటబుల్ ట్రస్టు, స్టార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రతి నెలా శిబిరాల నిర్వహణ: సినీనటుడు చిరంజీవి వెల్లడి

హైదరాబాద్ సిటీ/బంజారాహిల్స్, జూన్ 23: తెలుగురాష్ట్రాల్లో చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్, స్టార్ హాస్పిటల్స్ కలిసి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలను నిర్వహించనున్నట్లు సినీ నటుడు చిరంజీవి తాజాగా వెల్లడించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్టార్ ఆస్పత్రి ఎండీ మన్నం గోపీచంద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. "క్యాన్సర్‌పై అవగాహన లేకపోవడంతో అనేక మంది దాని బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి తీవ్రస్థాయిలో ఉంది. భవిష్యత్తులో క్యాన్సర్ వల్ల ఎవరూ కూడా ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో స్టార్ క్యాన్సర్ సెంటర్ సహాయంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్‌ను నెలకు ఒకసారి రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించనున్నాం. ప్రతి శిబిరానికి వెయ్యిమందికి పరీక్షలు చేస్తాం. ఇది ఎప్పుడు ఎక్కడ అనేది ముందుగా ప్రకటిస్తాం. తొలి శిబిరాన్ని వచ్చే నెల 9న వెయ్యిమంది సినీ కార్మికులు, జర్నలిస్టుల కోసం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో నిర్వహించనున్నాం" అని చిరంజీవి వెల్లడించారు. కాగా.. మొదట హైదరాబాద్, తర్వాత కరీంనగర్, వైజాగ్‌లలో స్క్రీనింగ్‌ను చేపట్టనున్నట్లు స్టార్ ఆస్పత్రుల ఎండీ డాక్టర్ గోపిచంద్ తెలిపారు. కొన్ని రకాల క్యాన్సర్లకు తమ ఆస్పత్రిలో, మరికొన్ని క్యాన్సర్లకు తక్కువ ఖర్చు అయ్యే ఆస్పత్రులను ఎంపిక చేసి చికిత్సను కూడా అందిస్తామని పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్లను గుర్తించడానికి స్వీయ పరీక్షలో శిక్షణనిస్తామని చెప్పారు.

# బీజేపీపై ఉమ్మడి పోరు

(మొదటి పేజీ తరువాయి)

చేయనుంది. మరోవైపు జూలై 10-12 తేదీల్లో హిమాచల్ రాజధాని సిమ్లాలో మరోసారి భేటీ కానున్న ప్రతిపక్షాలు.. కనీస ఉమ్మడి ప్రణాళిక (సీఎంపీ) రూపకల్పనకు నడుంబిగించనున్నాయి. సమావేశం ముగిశాక నీతీశ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ అధ్యక్షుడు ఖర్గే, బెంగాల్ సీఎం మమతాబెనర్జీ, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, ఆర్జేడీ వ్యవస్థాపకుడు లాలూ ప్రసాద్ యాదవ్ తదితరులు ఉమ్మడిగా మీడియాతో మాట్లాడారు.

"బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా ఎన్నికల్లో ఉమ్మడి పోరాడాలన్న విషయంపై ఏకాభిప్రాయం కుదిరింది. తదుపరి సమావేశం ఖర్గే అధ్యక్షతన సిమ్లాలో జరుగుతుంది. ఏఏ పార్టీలు ఎక్కడెక్కడ పోటీ చేస్తాయో ఈ సమావేశంలో ఖరారు చేస్తాం.. బిహార్, మహారాష్ట్ర, తమిళనాడుల్లో ఏం చర్యలు తీసుకోవాలో వ్యూహాలను నిర్ణయిస్తాం" అని నీతీశ్ వెల్లడించారు. ఎన్ని విభేదాలున్నా కలిసికట్టుగా పోరాడాలని, అన్ని పార్టీలు ఒకే సిద్ధాంత ప్రాతిపదికగా పనిచేయాలని, అందుకోసం సర్దుబాట్లు తప్పవని రాహుల్ అన్నారు. బీజేపీ-ఆర్ఎస్ఎస్ దేశంలోని సంస్థలపై దాడులు చేస్తున్నాయని, గొంతులను తొక్కిపెడుతున్నాయని ఆరోపించారు. ఇది సిద్ధాంతాల మధ్య పోటీ అని వెల్లడించారు. వచ్చే సమావేశంలో చర్చలు మరింత లోతుగా జరుగుతాయని చెప్పారు. ప్రజాస్వామ్యం మనుగడ, దేశ ప్రయోజనాల రీత్యా అన్ని పెద్ద మనసు ప్రదర్శించాలని శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ థాక్రే పిలుపునిచ్చారు.

ప్రతిపక్షాల భేటీలో ఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, తమిళనాడు, బెంగాల్, ఢిల్లీ, పంజాబ్, జార?ండ్ సీఎంలు ఎంకే స్టాలిన్, మమతా బెనర్జీ, కేజ్రీవాల్, భగవంత్ మాన్, హేమంత్ సోరెన్, ఆర్జేడీ నేత లాలూప్రసాద్ యాదవ్, సమాజ్‌వాదీ చీఫ్ అఖిలేష్ యాదవ్, శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ?థాక్రే, ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే, పీడీపీ నేత మెహబూబా ముఫ్తీ, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా, సీపీఎం, సీపీఐ ప్రధాన కార్యదర్శులు సీతారాం ఏచూరి, డి.రాజా పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న



బీఆర్ఎస్, వైసీపీతో పాటు ఒడిశా నుంచి బిజూ జనతాదళ్‌ను ఆహ్వానించని విషయం తెలిసిందే. కాగా, బీజేపీని ఓడించేందుకు ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఖర్గే కోరినట్లు సమాచారం. తాను మనసులో ఏమీ పెట్టుకోకుండా సమావేశానికి వచ్చినట్లు రాహుల్ పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతకు తాను, తమ పార్టీ ఏమైనా చేస్తామని కూడా ఆయన స్పష్టం చేశారని తెలిసింది. 2024 ఎన్నికల్లో ప్రతిపక్షాల పోరాటం.. ప్రతి రాష్ట్రంలో పెద్ద పార్టీ ఆధ్వర్యంలో సాగాలని లాలూ సూచించారు. సీట్ల సర్దుబాటులో కాంగ్రెస్ ఉదారంగా ఉండాలని కోరారు. దేశం ముఖ్యం.. పార్టీ తర్వాత అనే కోణంలో ఎన్నికలు సాగాలని కేజ్రీవాల్ ఆకాంక్షించారు. జయప్రకాశ్ నారాయణ ప్రారంభించిన ప్రజా ఉద్యమం తరహాలో మన కూటమికీ ప్రజల ఆశీర్వాదాలు ఉంటాయని పవార్ పేర్కొన్నారు.

**షాతో కేటీఆర్ భేటీ యాదృచ్ఛికం కాదు**

పట్నాలో ప్రతిపక్షాల సమావేశం జరిగిన రోజే మంత్రి కేటీఆర్ కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో చర్చించేందుకు ఢిల్లీ రావడం యాదృచ్ఛికం కాదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో బీజేపీతో పొత్తు కోసం బీఆర్ఎస్ సిద్ధమవుతోందని తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి



మాణిక్‌రావ్ థాక్రే విమర్శించారు. దీనికి ప్రతిగా ప్రస్తుతం రాజకీయ పార్టీలు ఏకం కావడం అంత ముఖ్యం కాదని, ప్రజలు సమైక్యం కావడం అవసరమని కేటీఆర్ ఢిల్లీలో ప్రకటించడం గమనార్హం. మరోవైపు జాతీయ స్థాయిలో కూటమి ఏర్పాటు చేస్తానంటూ పలు రాష్ట్రాల్లో పర్యటించి హడావుడి చేసిన తెలంగాణ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఈ సమావేశం పూర్తిగా విస్మరించింది. తద్వారా ఆయన ద్వంద్వ ప్రమాణాలను ఇతర ప్రతిపక్షాలు గుర్తించినట్లయింది.

# విపక్షాల ఐక్యతతో ఒరిగేదేమీ లేదు:కేటీఆర్



న్యూఢిల్లీ, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో ప్రతిపక్షాలు ఏకం కావడం ద్వారా దేశానికి ఒరిగేది ఏమీ ఉండదని మంత్రి కేటీఆర్ అన్నారు. పట్నాలో జరిగిన విపక్షాల భేటీపై ఆయన ఈ మేరకు స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న కేటీఆర్ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేనని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని వ్యాఖ్యానించారు. అధికారాలన్నీ ఢిల్లీలోనే కేంద్రీకృతం కావాలన్న ఆ రెండు పార్టీల భావనకు తాము పూర్తి వ్యతిరేమని కేటీఆర్ పేర్కొన్నారు. "మేం ప్రజలను ఏకం చేయడాన్ని నమ్ముతాం. రాజకీయ పార్టీలను ఏకం చేయడాన్ని కాదు. ఐక్యత అనేది ప్రజల్లో రావాలి కానీ ఒక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీలు ఏకం కావడం సరికాదు" అన్నారు. "బీజేపీ అంటే ఇష్టం లేదు కాబట్టి కాంగ్రెస్ వైపు ఉండాలంటే ఎలా. దేశంలో వేలాది గ్రామాలకు విద్యుత్తు, నీళ్లు, రోడ్డు లేవు. ఈ పరిస్థితికి బీజేపీ, కాంగ్రెస్ బాధ్యత వహించాలి" అంటూ విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకొచ్చిన ఢిల్లీ సర్వీసుల ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా పార్లమెంటులో ఓటు వేస్తామని కేటీఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ ఆర్డినెన్స్‌ను ఎందుకు వ్యతిరేకించడం లేదో చెప్పాలని కాంగ్రెసను డిమాండ్ చేశారు. ఇటీవలి కాలంలో బీజేపీపై బీఆర్ఎస్ విమర్శలు తగ్గుతున్నాయని విలేకరులు అడగ్గా.. "బూతులు తిట్టి గొంతు చించుకొని ఇష్టం వచ్చినట్లు నోరుపారేసుకుంటనే విమర్శించినట్లా" అని కేటీఆర్ ఎదురు ప్రశ్నించారు. ఢిల్లీ కేంద్రంగా దేశం నడవదని, హైదరాబాద్ కేంద్రంగా కూడా జాతీయ రాజకీయాలు చేయవచ్చని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# 2న ఖమ్మం రానున్న రాహుల్!

(మొదటి పేజీ తరువాయి)

చెబుతున్నాయి. కాగా, సభ నిర్వహించడానికి ముందే.. ఈ నెల 26న పొంగులేటి, జూపల్లితోపాటు వారి అనుచరులు ఢిల్లీ వెళ్లి రాహుల్‌ను కలవనున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిక విషయమై చర్చించడంతోపాటు ఖమ్మం, మహబూబ్‌నగర్‌లో బహిరంగ సభల నిర్వహణ తేదీలను ఖరారు చేయనున్నారు.

ఖమ్మం సభకు రాహుల్‌గాంధీ జూలై 2 లేదా 3వ తేదీని కేటాయించే వీలుందని, ఎక్కువ శాతం 2వ తేదీయే ఖరారయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. పొంగులేటి బృందం చేరికతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ఓటు బ్యాంకు స్థిరీకరణ జరుగుతుందని, ఎన్నికల్లో పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. వచ్చే ఎన్నికల్లో పార్టీకి అత్యధిక స్థానాలు ఈ జిల్లా నుంచే వస్తాయని ఆశిస్తున్న నేపథ్యంలో రాహుల్ సభను విజయంతం చేసేందుకు రాష్ట్ర నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. చేరికల ద్వారా ముఖాముఖి పోటీ స్థానాల సంఖ్య పెరుగుతుందన్న వ్యూహంతో ముందుకు వెళుతున్న అధిష్ఠానం.. ఆ దిశగా బీఆర్ఎస్, బీజేపీ అసంతృప్త నేతలతో మంతనాలు సాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పొంగులేటి, జూపల్లి బృందం కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధమైంది. రాహుల్ సభ ద్వారా చేరికల వేడిని పెంచేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సభ తర్వాత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సభలకూ రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రచిస్తోంది.

# ఢిల్లీ టూర్ మతలబేంటి?

(మొదటి పేజీ తరువాయి)

భేటీపైనా కామెంట్లు చేశారు. ప్రతిపక్షాలు ఏకం కావడం ద్వారా దేశానికి ఒరిగేదేమీ ఉండదన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేనని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని వ్యాఖ్యానించారు. అధికారాలన్నీ ఢిల్లీలోనే కేంద్రీకృతం కావాలన్న ఆ రెండు పార్టీల భావనకు తాము పూర్తి వ్యతిరేమని పేర్కొన్నారు. "మేం ప్రజలను ఏకం చేయడాన్ని నమ్ముతాం. రాజకీయ పార్టీలను ఏకం చేయడాన్ని కాదు. ఐక్యత అనేది ప్రజల్లో రావాలి కానీ ఒక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీలు ఏకం కావడం సరికాదు" అన్నారు. "బీజేపీ అంటే ఇష్టం లేదు కాబట్టి కాంగ్రెస్ వైపు ఉండాలంటే ఎలా? దేశంలో వేలాది గ్రామాలకు విద్యుత్తు, నీళ్లు, రోడ్డు లేవు. ఈ పరిస్థితికి బీజేపీ, కాంగ్రెస్ బాధ్యత వహించాలి" అంటూ విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకొచ్చిన ఢిల్లీ సర్వీసుల ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా పార్లమెంటులో ఓటు వేస్తామన్నారు. కాంగ్రెస్ ఈ ఆర్డినెన్స్‌ను ఎందుకు వ్యతిరేకించడం లేదో చెప్పాలన్నారు. ఇటీవలి కాలంలో బీజేపీపై బీఆర్ఎస్ విమర్శలు తగ్గుతున్నాయని విలేకరులు అడగ్గా.. "బూతులు తిట్టి గొంతు చించుకొని ఇష్టం వచ్చినట్లు నోరుపారేసుకుంటనే విమర్శించినట్లా?" అని కేటీఆర్ ఎదురు ప్రశ్నించారు. ఢిల్లీ కేంద్రంగా దేశం నడవదని, హైదరాబాద్ కేంద్రంగా కూడా జాతీయ రాజకీయాలు చేయవచ్చని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**ఇంటింటికి బీజేపీకి కౌంటర్ గానా?**

కేటీఆర్ ప్రతిపక్షాల మీద చేసిన విమర్శలు, కేంద్ర మంత్రులతో జరుపుతున్న సమావేశాలతో భిన్నమైన సంకేతాలు వస్తున్నాయి. మొన్నీమధ్యే కేంద్ర మంత్రి అమిత్



షా తెలంగాణకు వచ్చి బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలోనే.. మంత్రి కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులకు కేంద్రం సహకరించాలని కోరి.. అటువైపు నుంచి వచ్చే రియాక్షన్‌ను జనాల్లోకి తీసుకెళ్లే ప్లాన్ అమలు చేస్తున్నట్టుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే.. పలువురు కేంద్ర మంత్రుల అపాయింట్‌మెంట్లు కూడా తీసుకున్నారు. తాము రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పుకుంటున్న బీజేపీ.. ఎంతమేరకు సహకరిస్తుందన్నది ప్రాక్టికల్‌గా నిరూపించాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. రాష్ట్రంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని కమలం నేతలు చేపట్టారు. ఇందులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సహా కీలక నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. అంతకుముందు.. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో వివరంగా వివరించే ప్రయత్నం చేశారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఈ నేపథ్యంలో వీటన్నింటికీ చెక్ పెట్టేందుకే... కేటీఆర్ ఢిల్లీ పర్యటన అని గులాబీ వర్గ చెబుతన్నాయి. ఈ క్రమంలోనే.. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో శుక్రవారం భేటీ అయిన కేటీఆర్.. హెూం మంత్రి అమిత్ షా సహా పలువురితో శని, ఆది వారాల్లో భేటీ కానున్నారని తెలుస్తోంది.

**బీజేపీతో రాజీ మార్గమా?**

కేటీఆర్ ఢిల్లీ టూర్ పై బీఆర్ఎస్ వర్గాలు ఏం చెబుతున్నా.. బీజేపీతో రాయబారానికేనన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. కేసీఆర్ నేరుగా వెళ్లలేక.. తన కుమారుడిని పంపించారనే చర్చ నడుస్తోంది. అయితే రాజీబాటలో భాగంగా తమకు ప్రయోజనం కలిగించేలా వ్యవహరించాలని బీజేపీ పెద్దలు కేసీఆర్ కు సూచించినట్లు, అందుకే విపక్షాల ఐక్యత భేటీ రోజే ఢిల్లీకి వెళ్లారనే ప్రచారం జరుగుతోంది. తద్వారా ప్రతిపక్ష కూటమిలో లుకలుకలు ఉన్నాయని ప్రజల్లోకి సంకేతాలు పంపించాలన్నది బీజేపీ పెద్దల ఉద్దేశంగా చెబుతున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా దాదాపుగా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. కేటీఆర్ ఢిల్లీ టూర్ రహస్యాన్ని త్వరలోనే బయట పెడతానని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. నిజమేంటో కాలమే సమాధానం చెప్పనుంది.

# విద్యావంతుల సదస్సు పోస్టర్ విడుదల

బంజారాహిల్స్ (వాయిస్ టుడే)జూన్ 23: జూలై 2 తేదీన లాండ్ మార్క్ కన్వెన్షన్ లో నిర్వహించనున్న మున్నూరు కాపు (కాపు) విద్యావంతుల సదస్సు పోస్టర్ ను మున్నూరు కాపు సంగం ప్రముఖులు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,మాజీ పీసీసీ ప్రెసిడెంట్ వి.హనుమంత్ రావు, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాష్ ,బీజేపి స్పోక్ పర్సన్ సీనియర్ నాయకులు సి విఠల్, కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంఛార్జి గాలి అనిల్ కుమార్,మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్,మున్నూరు కాపు రాష్ట్ర మహాసభ జనరల్ సెక్రటరీ మంగలరం లక్ష్మణ్,అపెక్స్ కమిటీ సభ్యులు రౌత్ కనుకయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం ప్రముఖులు కసారం రమేష్,బి అర్ ఎస్ ఆంధ్ర ప్రదేశ్ నాయకులు రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు



# సీఎం కేసీఆర్ ఆశీస్సులతో అభివృద్ధిలో అగ్రగామిగా పటాన్చెరు

### హామీల అమలుకు త్వరితగతిన చర్యలు

### మూడు రోజుల్లోనే ఉప్పెనల తరలివచ్చిన కార్యకర్తలకు పాదాభివందనం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పటాన్చెరు: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. పటాన్చెరు పట్టణంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమానికి సీఎం వస్తున్నారని తెలిపిన మూడు రోజుల్లోనే గ్రామ గ్రామాల నుండి సభను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్త, నాయకుడికి శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన ప్రధాన హామీల అమలుపై శుక్రవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుతో చర్చించడం జరిగిందని, శరవేగంగా హామీలను అమలు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారని పేర్కొన్నారు. పటాన్చెరు నియోజకవర్గంపై ముఖ్యమంత్రి కేసీఆర్ కు సంపూర్ణ అవగాహన ఉందని, ఇందుకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి 128 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని తెలిపారు. నిధుల మంజూరు సంపూర్ణ సహకారం అందించిన రాష్ట్ర మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని సీఎం కేసీఆర్ వేలాది మంది ప్రజల సమక్షంలో ప్రకటించడం నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. లక్ష మెజారిటీతో ఎమ్మెల్యే జిఎంఆర్ ను గెలిపించుకుంటామని తెలిపారు. అనంతరం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీ దేవానందం, జడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, ఆదర్శ్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# సీఎం హామీలు... ఎన్నికల స్టంట్

### ఇప్పటి వరకు ఎంతమందికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారో చెప్పాలి

### మళ్లీ గెలిపిస్తేనే మెట్రో లైన్ నిర్మాణం చేస్తామనడం ప్రజల్ని మోసం చేయడమే

### ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు నియోజకవర్గ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు

### – బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి

రామచంద్రపురం (వాయిస్ టుడే) : రామచంద్రపురం పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అంజిరెడ్డి గారు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిన్నటి పటాన్ చెరు నియోజకవర్గ పర్యటన ఎన్నికల ప్రచార సభను తలపించిందని అని అన్నారు. సీఎంకు ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలు గుర్తుకు వచ్చారా అంటూ మండిపడ్డారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ఎన్నిసార్లు పటాన్ చెరు నియోజకవర్గ పర్యటనలకు సీఎం వచ్చారో .. బీఆర్ఎస్ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కొల్లూరూ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇంతకాలం ఎందుకు పంచలేదని ఆమె ప్రశ్నించారు. కేవలం ఎన్నికల వస్తున్నాయి కాబట్టే హడావుడి డబుల్ బెడ్రూంలను సీఎం ప్రారంభించారని ఆమె గుర్తు చేశారు. 15 వేళ ఇళ్లలో పటాన్ చెరు నియోజకవర్గానికి కేవలం 2 వేలు మాత్రమే ఇవ్వడం సరికాదన్నారు. 8 వేల ఇళ్లు నియోజకవర్గానికి కేటాయించాలని గోదావరి అంజిరెడ్డి గారు డిమాండ్ చేశారు. బాంబే హైవే అత్యంత రద్దీ ప్రాంతమని నిన్నటి సభలో సాక్షాత్తూ సీఎం కేసీఆర్ ఒప్పుకున్నారు. మరి అంత రద్దీ ప్రాంతం అయిన పటాన్ చెరు కు మెట్రో లైన్ నిర్మాణంను ఎందుకు ముందుగా చేపట్టలేదని ఆమె ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిపిస్తేనే పటాన్ చెరు – హయత్ నగర్ మెట్రో లైన్ పూర్తి చేస్తామని సీఎం చెప్పడం.. ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడమే అవుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రజలను బ్లాక్ చేసినట్లుగా నిన్న సీఎం సభలో మాట్లాడారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలకు ముందే మెట్రో నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మియాపూర్ నుంచి పటాన్ చెరు రింగ్ రోడ్డు వరకు వెంటనే పనులు చేపట్టాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలిచే పరిస్థితి లేనందునే కేసీఆర్ .. ఎన్నికల్లో గెలిపిస్తేనే పనులు చేస్తామని చెప్పారన్నారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే హడావుడిగా హామీలు ఇచ్చారనే విషయం ఈ ప్రాంత ప్రజలకు తెలుసన్నారు. నియోజకవర్గంలోని మూడు మునిసిపాలిటీలకు 30 కోట్ల చొప్పున నిధులు ఏమూలకు సరిపోతారని ఆమె ప్రశ్నించారు. హైదరాబాద్ మహా నగరంలో ఉన్న ఈ మునిసిపాలిటీలు రోజూరోజుకి విస్తరిస్తూ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో కనీసం వంద కోట్ల చొప్పున ఇవ్వాలని శ్రీమతి గోదావరి అంజిరెడ్డి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ 15 లక్షలు కాకుండా కనీసం కోటి రూపాయల చొప్పున ఇవ్వాలన్నారు. జీహెచ్ ఎంసీ పరిధిలోని మూడు డివిజన్లకు 25 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పటాన్ చెరు లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్లే ఆలస్యం అయిందని విమర్శించారు. ఆస్పత్రి నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 25 శాతం వాటా ఇచ్చి అంతా తామే ఇచ్చినట్లు ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. ఫార్మా పరిశ్రమల వాటా నిధులతోనే ఆస్పత్రి నిర్మాణం జరుగుతున్న విషయం పటాన్ చెరు ప్రజలకు తెలుసని ఆమె అన్నారు. కొత్తగా మండలాలు ఏర్పాటై ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలకు నిధులు ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే పటాన్ చెరు, ఇస్నాపూర్ వంటి ప్రాంతాల్లో ఫ్లైఓవర్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే ఎందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధులు అడగలేదని ఆమె ప్రశ్నించారు.

# సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




పటాన్చెరు (వాయిస్ టుడే) : ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని, ఇందుకు ఉదాహరణ పటాన్చెరు నియోజకవర్గంలోని అత్యధిక గ్రామపంచాయతీలకు జిల్లా రాష్ట్ర స్థాయి అవార్డులు రావడమేనని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు మండల పరిషత్ అధ్యక్షురాలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్చెరు సభలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామపంచాయతీకి 15 లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చే లోపు ప్రతి పైసా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజలు మనపై నమ్మకంతో గురతర బాధ్యత అప్పగించారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో యువత మత్తుపదార్థాలకు బానిస అవుతున్నారని పలువురు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి డ్రగ్స్ రాకసిని తరిమికొట్టాలని ఆదేశించారు. తాను ఎంపీటీసీగా ఎంపీపీగా పని చేసిన రోజుల్లో లక్ష రూపాయల మంజూరు కోసం కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేదని.. నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలకు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సొంత నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. శంకుస్థాపన చేసి కాలయాపన చేయడం తనకు నచ్చదని తెలిపారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని మిగతా సమయం అంతా అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో నిమగ్నం కావాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న రామేశ్వరం బండ, కర్దనూరు, గ్రామ పంచాయతీల పాలకవర్గాలనుఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు.

### ఎమ్మెల్యే జిఎంఆర్‌కు సన్మానం..

నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు 15 లక్షల రూపాయల చొప్పున సీఎం కేసీఆర్ చేత మంజూరు చేయించడం పట్ల పటాన్చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకటరెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి టికెట్ కేటాయిస్తూ సీఎం కేసీఆర్ ప్రకటన చేయడం పట్ల ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులను మండల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే జిఎంఆర్‌కు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీడీవో బన్సీలాల్, పంచాయతీరాజ్ శాఖ డీఈ సురేష్, డిప్యూటీ ఎమ్మార్వో రాములు, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## మల్లికార్జున్ నగర్ లో డ్రైనేజి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బోడిగే స్వాతి క్రిష్ణ గౌడ్



పీర్జాదిగూడ, జూన్ 23 (వాయిస్ టుడే ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన స్థానిక కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ గారు ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రజ సేవకుడిగా ప్రశంస పత్రం అందజేత



బోడుప్పల్, జూన్ 23 ( వాయిస్ టుడే ): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డికి ఉత్తమ ప్రజా సేవకుడు అవార్డు, మరియు ప్రశంస పత్రం అందజేసిన బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్.

## కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం




హిమాయత్ నగర్:– జూన్ 23బీ(వాయిస్ టూ డే) ఇంటింటికి బీజేపీ కార్యక్రమం లో భాగంగా బీజేపీ ఓబిసి ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ నియోజకవర్గం లోని గాంధీ కుటీర్ లో వినూత్న రీతిలో చేపట్టారు. ఇంటింటికి విస్తృతంగా పర్యటిస్తూ మోడీ చేపట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు కదలారు. ప్రతీ కుటుంబాన్ని కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆయన వివరించారు. ప్రజలకు కర పత్రాలను అందిస్తూ, స్టిక్కర్లను గోడలకు అంటించారు. తొమ్మిదేళ్లలో మోడీ సాధించిన విషయాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను ,ఇంటింటికి వెళ్లి వివరించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి లక్షల కోట్ల నిధులు కేటాయిస్తున్న... నిధులు కేటాయించడం లేదని తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అబద్ధాలు చెబుతున్నారని శ్రీధర్ అన్నారు. కేంద్రం లో మూడో సారి కూడా బీజేపీ ప్రభుత్వం వస్తుందని..రాష్ట్రంలో బి. జె.పి. అధికారంలోకి రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు తుల్జారాం, అర్జున్, సింగ్, కేశబోయిన కవిత ,కార్తీక్ ,భరత్, నర్సింగ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ రాజకీయ చరిత్రలో డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీకి ఒక ప్రత్యేకమైన చరిత్ర

బర్కత్‌పుర, జూన్ 23బీ (వాయిస్ టుడే) భారతీయ రాజకీయ చరిత్రలో డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీకి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సంధర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ జాతీయవాదాన్ని విస్తరించడం కోసం, హిందుత్వవాదాన్ని బలోపేతం చేసే దిశగా ఆయన బలమైన అడుగులు వేశారని డా. ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించి ఎంతోమంది రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారని గౌతమ్ రావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, కార్పోరేటర్ పద్మ వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, సూర్య ప్రకాష్ సింగ్, వనం రమేష్, శ్యామ్ రాజ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, ప్రవీణ్ కుమార్, జగన్, మల్లిఖార్జున్, క్రాంతి, పాల్గోన్నారు.

## రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్ పోస్టర్ ఆవిష్కరించిన : సునీత రావు మరియు నిర్మలజగ్గారెడ్డి

పటాన్ చెరు: సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ నివాసంలో సంగారెడ్డి జిల్లా మహిళా కమిటీ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు మరియు సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి హాజరై రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్ పోస్టర్ ఆవిష్కరించి, 16 నుండి 35 సంవత్సరాల నిండిన మహిళలు మరియు యువకులు ప్రతి ఒక్కరు రిజిస్ట్రేషన్ చేసుకొని జూలై 2న జరగబోయే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ ఎగ్జామ్ కు హాజరు కావాలని కోరారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం 24 జూన్ 2023



## ప్రిన్సెస్ మాషప్ స్టూడియో ఆధ్వర్యంలో బ్రైడల్ మేకప్ కాంపిటీషన్

వరంగల్ (వాయిస్ టుడే): ప్రిన్సెస్ మాషప్ స్టూడియో ఆధ్వర్యంలో ఫ్యాషన్ షో మెహేంది కాంపిటీషన్ బ్రైడల్ మేకప్ కాంపిటీషన్ ఆదివారం రోజు ఉదయం వరంగల్ రాజశ్రీ గార్డెన్స్ లో ముఖ్య అతిథులు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సతీమణి నన్నపునేనీ వాణి చేతుల మీదుగా ప్రారంభం కానుంది హైదరాబాద్ ప్రొఫెషనల్ హెయిర్ స్టైల్ డిజైనర్స్ కొన్ని అకాడమిక్ సంస్థల యజమానులు సినీ రంగానికి సంబంధించిన హీరోలు హీరోయిన్లు ప్రముఖులు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి బ్యూటీషియన్లు హాజరవుతున్నారు వరంగల్ హనుమకొండ బ్యూటీషియన్సు అందరూ కార్యక్రమానికి ఆహ్వానితులే ఔత్సాహిక బ్యూటీషియన్సు ఈ కార్యక్రమంలో పాల్గొని బ్యూటీషియన్స్ లోని మెలకువలు అందరూ నేర్చుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

## బలిదాన్ దివాస్ సందర్భంగా మొక్కలు నాటిన బీజేపీ నేత గంట రవికుమార్



వరంగల్ : డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా అయన కు ఖిలా వరంగల్ 38వ డివిజన్ అధ్యక్షులు ఎల్లబోయిన చంద్రమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీ నాయకులు గంట రవికుమార్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ.. భరతమాత ముద్దుబిడ్డ, రాజనీతిజ్ఞుడు, భారతదేశ ఐక్యత, సమగ్రతను కాపాడే దిశగా వారు చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణాత్మకం. విలువల కోసం కట్టుబడిన వారి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, ఏక్ దేశ్ మె..దో నిషాన్, దో విధాన్, దో ప్రధాన్ నహీ చలేగా.."అంటూ నినదించి, కాశ్మీర్ భారత్ లోని అంతర్భాగమనీ నిరంతర పోరాటం చేసి అమరుడైనడు అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు ఐటీ & సోషల్ మీడియా కన్వీనర్ ఇనుముల అరుణ్, ప్రోగ్రాం ఇంచార్జీ డివిజన్ ఉపాధ్యక్షులు కంద్రాతి సీను, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఇనుముల రాజు, డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ పుప్పాల ప్రవీణ్, ఆకుతోట కిరణ్, రాళ్లబండి మున్నా, ఇనుముల మూర్తి పాల్గొన్నారు.



## విధులు సక్రమంగా నిర్వర్తించని వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డి టి డబ్ల్యూ ఓకు వినతి

కోదాడ:: జూన్ 23(వాయిస్ టుడే)కోదాడ పట్టణంలోని ఎస్ టి( బి ) హాస్టల్ వార్డెన్ రవిని సస్పెండ్ చేయాలని ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో శుక్రవారం డిటి డబ్ల్యూ ఓ శంకర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ ఎస్ టి బి వసతి గృహ వార్డెన్ రవి నెల రోజులకు ఒకసారి కూడా హాస్టల్ కు రావడం లేదన్నారు. స్థానికంగా విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా విధుల పట్ల అలసత్వం వహిస్తున్నారన్నారు. మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని, మెనూ పాటించాలని అడిగిన విద్యార్థులపై అసభ్య పదాజాలంతో దూషిస్తున్నారన్నారు. వసతి గృహ గదులు టాయిలెట్స్ ను శుభ్ర పరచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వార్డెన్ రెగ్యులర్గా హాస్టల్ కి రాకపోవడంతో వర్కర్లే వార్డెన్ గా ప్రవర్తిస్తున్నారని, స్టోర్ రూమ్, మెనూ పూర్తిగా వర్కర్ల ఇష్టానుసారంగా నడుస్తుంది అన్నారు. వార్డెన్ ను ప్రశ్నించిన విద్యార్థులను బలవంతంగా హాస్టల్ నుండి పంపిస్తున్నారని వారు అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్ ను సందర్శించి విధులను సక్రమంగా నిర్వర్తించని వార్డెన్ ను సస్పెండ్ చేయాలని, హాస్టల్లో మెనూ సక్రమంగా అమలు అయ్యేలా విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.



## కోదాడ పట్టణ నూతన సిఐగా రాము బాధ్యతలు స్వీకరణ

కోదాడ ,జూన్ 23 (వాయిస్ టుడే న్యూస్) కోదాడ పట్టణ నూతన సిఐగా హైదరాబాద్ నుంచి బదిలీపై వచ్చిన రాము శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. పట్టణ స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా త్రి శక్తి శాంభవి పీఠం అధిపతి, దేవీ ఉపాసకులు, పట్టణ ప్రముఖ వేద పండితులు విష్ణుబొట్ల హరిప్రసాద్ శర్మ వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనం అందజేశారు.

# బడుగు బలహీన వర్గాలకు అండగా సోమ లక్ష్మి

### బహుజన్ సమాజ్ వాది పార్టీ వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్



వరంగల్(వాయిస్ టుడే):వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీ.ఎస్.పి. పార్టీలో మహిళా కన్వీనర్గా కొనసాగుతున్న సోమ లక్ష్మి, వరంగల్ జిల్లా శివనగర్ ప్రాంతానికి చెందినవారు కాగా ఆమె సొంత ఊరు మహబూబాబాద్ ప్రాంతం అయిన 1998 సంవత్సరంలో వారి కుటుంబం బ్రతుకుదెరువు కోసం వరంగల్ జిల్లా శివనగర్ ప్రాంతానికి వలసవచ్చారు, ఆమె తండ్రి టైలర్ గా పనిచేశేవారు. చిన్న తనం నుండి పోరాట తత్వం భావాలు కలిగిన సోమ లక్షి జక్కలొద్ది భూపోరాటం లో మహిళా కార్యదర్శి గా ఉండి పేద ప్రజలకు ఉండటానికి 60 గజాల భూమి, లేదా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టివ్వాలని సీపీఎం పార్టీ తరపున నిలబడి రెవెన్యూ అధికారులకు, మామ్నూర్ పోలీసులకు ముచ్చెమటలు పట్టించే విధంగా భూపోరాటం లో చురుకుగా పాల్గొన్నారు. కాగా జక్కలొద్ది ప్రాంత ప్రభుత్వ భూముల్లో పేద ప్రజలగుడిశలపై ఒక రోజు తెల్లవారి 3 గంటల ప్రాంతంలో పోలీసులు బె టాలియన్స్ తో 20 డీసీఎం వాహనాలు,10 క్రేన్స్ వాహనాలతో దాడి చేసి పేద ప్రజలు వేసుకొన్న గుడిసెలన్ని నేల మట్టం చేసి, గుడిసెలలో పప్పు, బియ్యం వంట సమాగ్రీ ని కూడా నిర్దాక్షణీయంగా నేల పాలు చేసి కాల్చిబూడిద చేశారు. అనంతరం సీపీఎం నాయకులను పేద గుడిసెవాసు లందరిని భయభ్రాంతులకు గురిచేస్తూ వారినందరిని పోలీస్ స్టేషన్ కు తరలించి తిరిగి వదిలి వేశారు, ఆ సమయం లో ఆమె మొక్కవొని ధైర్యం తో భయపడక మళ్ళీ వారం రోజులలో పేద ప్రజందరికి అభయాన్నిచ్చి, వారిలో ధైర్యాన్ని మేల్కొల్పి తిరిగి మళ్ళీ వారిచే గుడిసెలు వేయించారు. ఇదే క్రమంలో జక్కలొద్ది భూపోరాటానికి బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ఆ ప్రాంతం లో సందర్శించి బీ. ఎస్. పి. పార్టీ గా తాము ఎల్లపుడు పేద ప్రజలకు ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చే వరకు వారికి అండగా ఉంటామని, వారి అభివృద్ధి కి మద్దతుగా ఉంటామని చెప్పిన క్రమంలో సోమ. లక్ష్మి తో అక్కడి పరిస్థితి అంతా అడిగి తెల్సుకున్నారు, కాగా డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ తో మాట్లాడిన క్రమంలో లో సోమ. లక్ష్మి బీ. ఎస్. పి. పార్టీ సిద్ధాంతాలు బడుగు బలహీన వర్గాల పార్టీ అనుసరిస్తున్న పద్ధతి నచ్చి సదుద్దేశ్యం తో పార్టీ లో చేరగా,ఆమెకు వరంగల్ తూర్పు నియోజకవర్గం మహిళా కన్వినర్ గా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నియమించినారు. బీ. ఎస్. పి. అధినేత్రి బహన్ మాయావతి నిర్వహించిన సమావేశం కు సైతం పెద్ద సంఖ్యలో బీసీ లను కూడ గట్టుకొని హైదరాబాద్ సమావేశం లో చురుగ్గా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 119 నియోజకవరర్గాలకు గాను ఇందులో 70% సీట్లు బీ. సీ. లకే ఇస్తామని బీ. ఎస్. పి. చీఫ్ డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ తెలిపారని అంటే బీ. సీ. లకు ఆయన ఎంత విలువ ఇస్తున్నారో అర్ధమవు తుందన్నారు, జక్కలొద్ది భూ పోరాటంలో తమకు వచ్చే 60 గజాల ప్లాట్ ను సైతం వదులుకున్న ఘనత సోమ. లక్ష్మి కే చెందుతుంది, ప్లాట్ ముఖ్యం కాదని వరంగల్ తూర్పు ప్రజల యోగ క్షేమాలే తనకు ముఖ్యమని వారందరి జీవితాలలో వెలుగులు నింపాలని అది బహుజన్ సమాజ్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు. పార్టీ లో చేరిన మొదటి రోజు నుండే ఆమె వరంగల్ తూర్పు నియోజకవర్గం లో గల పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే కల్యాణ లక్ష్మి పథకాని అర్హులైన వాళ్లకు అప్లై చేయించి ఆర్థికంగా పరోక్షంగా చేయూత నందిచారు, పేద ప్రజలకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చాలా మందికి వృద్దాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్స్ అప్లై చేయించి వారికీ ఆర్థికంగా చేయూత నిప్పించారు, వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో పేద వారైనా విద్యార్థులకు గురుకులం, మైనార్టీ, బీసీ స్కూల్స్, ఇంటర్, డిగ్రీ కాలేజీ మరియు హాస్టల్స్ లలో ఎంట్రన్స్ పరీక్షలు రాయించి వారికి సీటు పొందే విదంగా సూచించి ప్రోత్సహించి ఫ్రీ సీటు ను ఇప్పించి వారు ఉచిత విద్య ను, వసతి,భోజనం తో భవిష్యత్ లో పై చదువు చదువుకొనుటకు వారిని ప్రోత్సహించి వారి బ్రతుకులలో వెలుగులు నింపి పెద్ద స్థాయిలో ఉద్యోగం పొంది మంచి జీవితం జీవించే విదంగా చెయ్యడం నా ఆకాంక్ష అని సోమ లక్ష్మి అన్నారు,మహనీయులు కాన్సిరాం గారి అడుగుజాడలలో వారు నడుస్తూ,బీసీ ల రిజర్వేషన్ ల గురించి అనగా జనాభా ధమాషా ప్రకారం కనీసం 52% చట్ట సభల్లో, అన్నీ రంగాల్లో బీసీ లకు రిజర్వేషన్ కల్పించాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రంగసాయి పేట లో ఆమె ఇటీవల నిర్వహించడం జరిగింది, గడప గడపకు తిరిగి బీ. ఎస్. పి. పార్టీ గురించి చెప్పి పార్టీ ప్రతిష్టత ను సిద్ధాంతాలను అందరికి వివరించి తెలియజేసారు, సోమ లక్ష్మి చేసే కార్యక్రమాలువరంగల్ తూర్పు ప్రజలు గుర్తించారు, ప్రస్తుతం వరంగల్ బీ. ఎస్. పి. పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ మహిళా కన్వినర్ గా వరంగల్ తూర్పు ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని పేద ప్రజల, బహుజనుల( బీ. సీ., ఎస్. సీ.,ఎస్. టీ., మైనారిటీ ఎగువ వర్ణాలలో గల పేద ప్రజలందరి కోసం బహుజన్ సమాజ్ పార్టీ గా ఎల్లవేళలా బహుజనుల కోసం పార్టీ తరుపున అలుపెరుగని పోరాటాలు చేస్తామని ఈ సందర్బంగా సోమ లక్ష్మి తెలిపారు.



## అవగాహన సదస్సు

కోదాడ/నడిగుడెం, జూన్ 23(వాయిస్టుడే): నడిగూడెం మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో సియస్సి కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది. సియస్సి ఈ గవర్నెన్స్ జిల్లా అసిస్టెంట్ మేనేజర్ చీమ శ్రీచరణ్ మాట్లడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన సియస్సి కేంద్రం ద్వారా బ్యాంకింగ్, అగ్రికల్చర్, హెల్త్, ఇన్సూరెన్స్, పెన్షన్, టెలి లా మొదలగు సర్వీస్ లు గ్రామంలో నే అందించబడును. కావున గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ పథకం కింద ఉత్తీర్ణత సాధి0చిన విద్యార్థులకు డిజిటల్ అక్షరస్యత ప్రశంస పత్రాలు అందించడం జరిగింది.

సియస్సి ఈ గవర్నెన్స్ తెలంగాణ ప్యానల్ లాయర్ మాచర్ల శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఆఫ్ జస్టిస్ వారు సియస్సి కేంద్రాల ద్వారా టెలి లా పథకం ను ప్రారంభించడం జరిగింది. ఈ పథకం ద్వారా ముఖ్యంగా గ్రామీణ ప్రజలు ఉచిత న్యాయ సలహాలు పొందవచ్చు. లబ్దిదారులు తమ దగ్గరలోని సియస్సి కేంద్రం లో టె లి లా పథకం లో తమ సమస్యలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లైతే లబ్దిదారులకు ప్యానల్ లాయర్ ఫోన్ చేసి సమస్యకు తగిన న్యాయ సలహా, సూచనలు అందించబబడును. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలకొండ పుల్లమ్మ , గ్రామ కార్యదర్శి ఉపేందర్ , సియస్సి ఈ గవర్నెన్స్ జిల్లా అసిస్టెంట్ మేనేజర్ చీమ శ్రీచరణ్, ప్యానల్ లాయర్ మాచర్ల శ్రీనివాస్ బాబు, సియస్సి కేంద్రం నిర్వాహకుడు మేకల నాగరాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శభాష్ శ్యామ్



కోదాడ, జూన్ 23(వాయిస్ టుడే) కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండలం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్కువ గ్రామ కమిటీలు నిర్వహించినందుకు గాను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేంద్ర సన్మానం చేశారు. ఈ హైకోర్టు అడ్వకేట్ భీమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం,నిత్యావసర సరుకులు అందజేత




కోదాడ, జూన్ 23(వాయిస్ టుడే) శుక్రవారం నాడు కోదాడ మండలం కాపుగల్లు గ్రామ వాస్తవ్యులు కట్టెకోల పుల్లయ్య గౌడ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని నకిరికంటి రవికాంత్ జ్ఞాపకార్థం వారి తమ్ముడు నకిరికంటి సత్యకిరణ్- అర్చన (NRI) దంపతుల దాతృత్వంతో పందిరి ఫౌండేషన్ అధ్వర్యంలో పుల్లయ్య కుటుంబానికీ బియ్యం,నిత్యావసర వస్తువులు,పండ్లు పంపిణీ చేసిన పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సేకు శ్రీనివాస రావు.ఈ సందర్భంగా నాగిరెడ్డి బాధితుని మందుల కోసం కొంత ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని నాగిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమ%శీ% లో ఫౌండేషన్ సభ్యులు యస్.రమేష్,జలంధర్, సైదా(ఫోటో గ్రాఫర్), సతీష్,నరసింహారావు, శంకర్ శ్రీను, ప్రేమ్ సాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

కోదాడ ,జూన్ 23(వాయిస్ టుడే): దశాబ్ద ఉత్సవాలకు వ్యతిరేకంగా సూర్యాపేట జిల్లా కోదాడలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన, ర్యాలీ పది తలల కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం ,ఆర్డీవోకు వినతిపత్రం సమర్పిస్తున్న. మాజీ ఎమ్మెల్యే ఉత్తంపద్మావతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున టౌన్‌లో ర్యాలీ నిర్వహించరు.



## నిమ్మకాయల మాలల అలంకరణలో ధర్శనమిచ్చిన దుర్గాభవానీ అమ్మవారు



కరీంనగర్ జూన్ 23(వాయిస్ టుడే )కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారు నిమ్మకాయల మాలల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఆలయ అర్చకులు విశేష హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు, శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గోన్నారు.

## సూర్యాపేట జిల్లాలో దారుణం

### విద్యార్థినిల తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యం మధ్య నెలకొన్న తగాదాలు

### స్కూలు ఫీజు కట్టలేదని విద్యార్థినిలను స్కూల్ లోపలికి రానియ్యని వైనం

సూర్యాపేట, జూన్ 23(వాయిస్ టుడే) సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇండస్ట్రియల్(శాంతినగర్) ఏరియాలో గల శ్రీ మారుతి విద్యానికేతన్ హైస్కూల్ లో చదువుతున్న ఇద్దరు విద్యార్థినిలు. ఫీజు కట్టలేదని స్కూల్ లోనికి రానీయకుండా గేటు వద్దనే అడ్డుకున్న యాజమాన్యం. ఎల్ కె జి చదువుతున్న చిన్నారి వాంకుడొతు సమృత ఇంటికి వెళ్లగా, ఉదయం నుండి స్కూల్ బయటే ఉన్న మరో విద్యార్థిని వాంకుడొతు వైష్ణవి,4వ తరగతి. స్కూల్ గేటు ముందు ఉన్న అరుగుపై కూర్చొని అన్నం తిన్న చిన్నారి. కావాలనే ఇద్దరు పేరెంట్స్ తమ స్కూల్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రిన్సిపల్ వివరణ.

# 26న తహశీల్దార్ కార్యాలయాల ముందు జరుగు ధర్నాలను జయప్రదం చేయండి

## - తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ కొండమడుగు నర్సింహా పిలుపు

భూదాన్ పోచంపల్లి, (వాయిస్ టుడే) :22 జూన్): ఈనెల 26న ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలతో పాటు నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇల్లు లేని పేదలకు పంపిణీ చేయాలని జిల్లా వ్యాప్తంగా అన్ని తహిశీల్దార్ కార్యాలయాల ముందు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఇండ్లు లేని పేదలందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన నేటికీ పేదలు మరింత పేదలుగా ఉన్నత వర్గాలు మాత్రం బడా పెట్టుబడిదారులుగా ముందుకు పోతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు.దేశంలో, రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక అసమానతలు రోజురోజుకు పెరుగిపోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఏ పార్టీ అధికారం చేపట్టిన పేదలకు మాత్రం నిలువ నీడ లేదని ఉండడానికి ఇల్లు, కుటుంబ పోషణ కోసం సాగుభూమి, చనిపోతే బొంద పెట్టుకోవడానికి ఆరడుగుల స్థలం లేని దుస్థితి నేటికీ కొనసాగడం చాలా దారుణమైన విషయం మని అన్నారు. పాలకులు ఎన్నికల ముందు గద్దినెక్కడానికి పేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రకటించి వాటిని అమలు



చేసే కాడ చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాల పాలనలో అదిగో డబల్ బెడ్ రూమ్ ఇదిగో డబల్ బెడ్ రూమ్ అని కాలం ఎల్లదీశారని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వక, స్థలం ఉంటే 5 లక్షలని, 3 లక్షలని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ప్రభుత్వం నేటికి అమలు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎందుకు పంచడం లేదని ప్రశ్నించారు. నిన్నగాక మొన్న ఇంటి స్థలం ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు నిర్మాణానికి ఇస్తున్నా ప్రభుత్వం నియోజకవర్గానికి కేవలం 3000 ఇల్లు మాత్రమే ఇస్తానని చెప్పడం సరికాదని ఇంటి స్థలం ఉండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి 3 లక్షలు కాకుండా 5 లక్షల రూపాయలు నగదు రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేసినారు. పేదలు రోజు కూలీ చేసుకొని కుటుంబం పోషణతో పాటు, పట్టణాల్లో ఇంటి అద్దెలకే తమ కూలీ డబ్బులు మొత్తము చెల్లిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ 120 గజాల స్థలము ఇవ్వాలని, గతంలో పట్టా సర్టిఫికెట్లు ఉన్నవారికి ఇంటి స్థలము కేటాయించాలని, స్థలమున్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని, జిల్లాలో పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అరత కలిగిన పేదలకు పంచాలని కోరుతూ ఈ నెల 26న అన్ని తహిశీల్దార్ కార్యాలయాల ముందు తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఇండ్లు లేని పేదలందరూ వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరినారు.ఇంకా ఈ సమావేశంలో తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక మండల నాయకులు, రైతు సంఘం జిల్లా నాయకులు పగిళ్ళ పగిళ్ల లింగారెడ్డి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రసాదం రాఘవేంద్ర , సిఐటియు మండల నాయకులు ఉప్పునూతల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## మల్లెలమడుగు గ్రామంలో హెల్త్ క్యాంప్

అశ్వాపురం, జూన్ 23.(వాయిస్ టుడే న్యూస్ ) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన ఆదేశాల మేరకు మూడవరోజు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలు సేకరించి, ఉచిత మందులను అందజేశారు. నిలువ ఉన్న నీటిపై టయోపాస్ చేశారు. సర్పంచ్ కోడి కృష్ణవేణి హెల్త్ క్యాంపుని పర్యవేక్షించి ప్రజల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి శకుంతల, సీనియర్ ఏఎన్ఎం లలిత కుమారి, నాగమణి, దేవి, ఆశాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బొమ్మనపల్లి కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా మాచమల్ల రమణ ఎన్నిక

చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ కరీంనగర్ డేయిరీ అధ్యక్షుడిగా మాచమల్ల రమణయ్యను శుక్రవారం ఎన్నుకున్నారు.డైరెక్టర్లుగా కంది శంకర్,కొంకట లక్ష్మయ్య,మిట్టపల్లి సురేందర్,తాడ వాసుదేవ రెడ్డి లను ఎన్నుకున్నారు.తమ ఎన్నికకు సహకరించిన పాల ఉత్పత్తిదారులకు డైరెక్టర్లకు అధ్యక్షుడు రమణయ్య ధన్యవాదములు తెలిపారు. పాల కేంద్రం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మేనేజర్ చింత నిప్పుల నాగయ్య, రూట్ సూపర్వైజర్ సీత రవి,పాల కేంద్రం డైరెక్టర్,పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## గౌడ సంఘాన్ని అభివృద్ధి బాటలో ముందు ఉంచుతున్న ధర్మాజీపేట అధ్యక్షులు కర్ణంపల్లి రమేష్ గౌడ్



దుబ్బాక (వాయిస్ టుడే):జూన్ 23, దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మపేట గౌడ సంఘం అధ్యక్షుడు 2021లో బాధ్యతలు చేపట్టిన కర్ణంపల్లి రమేష్ గారు అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి 2021 నుండి నేటి వరకు గౌడ సంఘం అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నానని. గౌడ కులస్తుల అభివృద్ధి కోసం 1000 ఈత చెట్లను నాటి వాటి ఎదుగుదలకు నిరంతరం శ్రమిస్తున్నానని కర్ణంపల్లి రమేష్ గౌడ్ తెలిపారు. సర్దార్ పాపన్న గౌడ ఫంక్షనల్ పనులను అందరి సహకారంతోటి ప్రారంభించి తొందరలోనే గౌడ కులస్తులకు వివిధ శు భకార్యాలకు అందుబాటులోకి తీసుకురావడానికి నిర్వీర్యంగా కృషి చేస్తానన్నారు. ధర్మాజీపేట గ్రామంలో అతి త్వరలో సర్దార్ పాపన్న గౌడ విగ్రహావిష్కరణ సంఘ సభ్యుల అందరి సహకారంతో చేసుకోబోతున్నామని తెలియజేశారు. గౌడ సంఘ సభ్యులకు సహకారంతో ముందుకు పోతూ నూతన టిఎఫ్టి లైసెన్లో మంజూరు కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గౌడ సంఘంలో చిన్న పెద్ద తేడా లేకుండా ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుండి పనిచేయడానికి ఇష్టపడి గౌడ సంఘ సభ్యుల మధ్య వచ్చే సమస్యల పరిష్కారానికి కులస్తుల సహకారంతో వెంటనే పరిష్కారించుకుని అందరూ కలిసిమెలిసిగా ఉండేట్టు సంఘాన్ని అభివృద్ధి దిశలో ప్రయాణించడానికి సభ్యుల సహకారంతో కృషి చేస్తున్నానని ధర్మాజీపేట గౌడ సంఘం అధ్యక్షులు కర్ణంపల్లి రమేష్ గౌడ్ తెలియజేశారు.

## పోచంపల్లి మున్సిపాలిటీలో రెండో విడత ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం



పోచంపల్లి (వాయిస్ టుడే) జూన్ 23: అధ్యక్షులు బైరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో 1,2,3 వార్డులలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ఈకార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోనగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మన్నెసంజీవరావు గారు హాజరై తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకోని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది గతంలో పార్టీ వీడిన నాయకులు తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భూషణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి సురకంటి లక్ష్మారెడ్డి కొండమడుగు మైసయ్య మాజీ సర్పంచ్ రుద్ర బిక్షపతి మునుకుంట్ల రామచంద్రం దిండి అంజయ్య ఇట్ట ముని లక్ష్మయ్ కొక్కుల మహేష్ పోచంపల్లి మండల అధ్యక్షులు మీసాల నరసింహ పట్టణ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



చేవెళ్ల...జూన్ 22(వాయిస్ టూడే) : విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని నవాబ్పేట మండలం ముబారక్ పూర్ వాస్తవ్యులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ పుస్తకాలను అందిస్తూ తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. శంకర్పల్లి మండలంలోని చందిప్ప ప్రాథమికోన్నత పాఠశాల పర్వేద ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి పేదరికం అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలం అవుతుందన్నారు. పేద విద్యార్థులకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చాలా అదృష్టవంతులని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలలో బోధించేటటువంటి ఉపాధ్యాయులు నిష్ణాతులై ఉంటారు, వారి వల్ల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో చందిప్ప పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేద ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు దాత శ్రీనివాస్ గౌడ్ అతని మిత్రులు రామచంద్రారెడ్డి మాణిక్యం శుభం రెడ్డి ప్రవీణ్ మౌనేశ్వర్ శ్రీశైలం నర్సింలు యాదగిరి లచ్చిరెడ్డి మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లోని బడా విద్య సంస్థలపై ఎన్ ఫోర్స్ మెంట్, ఐటి శాఖలకు ఫిర్యాదు చేస్తాం

### సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు



కరీంనగర్ జూన్ 23(వాయిస్ టుడే) కరీంనగర్ నగరంలో విద్య పూర్తిగా వ్యాపారమైనదని విద్యార్థుల నుండి డొనేషన్ల పేరిట పుస్తకాల పేరిట డ్రెస్సుల పేరిట షాపింగ్ మాల్సు తలపించే విధంగా డబ్బులు వసూలు చేస్తూ దోచుకుంటున్నారని వీరిపై ఎన్ఫోర్స్మెంట్ ఆదాయ పన్ను శాఖ ఐటి వారికి త్వరలో ఫిర్యాదు చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు ఒక సంయుక్త ప్రకటనలో శు క్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి కరోనా విల్లయ తాండవం వల్ల చాలా కుటుంబాలు నేటికీ కోలుకోలేదని కరోనా సమయంలో వచ్చిన నష్టాలను పూడ్చికునేందుకు విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడడం సిగ్గుచేటు అన్నారు.

మెడికల్ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాలపై దాడులు చేసే ఎన్ ఫోర్స్ మెంట్, ఐటి శాఖలు ప్రైవేట్ కాలేజీలు, స్కూల్స్, విద్యాసంస్థలపై కూడా దాడులు చేయాలని వారు కోరారు.విద్యాసంస్థలు ఇష్టం వచ్చిన రీతిలో కరీంనగర్ నగరంలో విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడుతున్నాయని చదువు విద్యార్థులు చదువుకోవాలి కానీ మన దగ్గర చదువు కొనుక్కునే పరిస్థితులు దాపరించడం చూస్తుంటే ప్రభుత్వం విద్య వ్యవస్థ లను అడ్డుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుందని బడా కార్పొరేట్ విద్యాసంస్థలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వత్తాసు పలుకుతూ విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వివిధ రకాల వసూలు చేసే ఫీజులను రసీదులు లేకుండా ఇష్టం వచ్చినంత రాస్తూ దోపిడి చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కోరారు. లేని పక్షంలో విద్యావ్యవస్థను అడ్డుకట్ట వేయాల్సిన అధికారుల బండారాన్ని కూడా బయట పెడతామని వారు హెచ్చరించారు. ప్రభుత్వానికి లెక్కలు చూయించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కళాశాలలు, స్కూల్ లపై వెంటనే దాడులు చెయ్యాలని సురేందర్ రెడ్డి పైడిపల్లి రాజులు డిమాండ్ చేశారు.



## వెల్ది గ్రామానికి వైకుంఠ స్వర్గరథం అందచేత

### దాతాను సన్మాణించిన పంచాయితీ పాలక మండలి గ్రామ ప్రజలు

రఘునాథపల్లి, జూన్ 23, (వాయిస్ టుడే): మండలం లోని వెల్ది గ్రామపంచాయతీకి రఘునాథ్ పల్లి మండల కేంద్రానికి చెందిన వీరమల్ల రాజేశ్వర రావు వారి తల్లీదండ్రులు కీర్తిశేషులు వీరమల్ల లక్ష్మి శంకరయ్య ల జ్ఞాపకార్థం సుమారు రూ. మూడు లక్షల విలువైన వైకుంఠ స్వర్గ రథం వాహనాన్ని శుక్రవారం విరాళంగా వెల్ది గ్రామానికి అందచేశారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వార్డు సభ్యులు, గ్రామపెద్దల సమక్షంలో సర్పంచ్ కొయ్యడ మల్లేష్ కు వైకుంఠ స్వర్గ రథం వాహనానికి సంబంధించిన పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా వాహన దాత వీరమల్ల రాజేశ్వర్ మాట్లాడుతూ చివరి మజిలీ ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా సాఫీగా సాగేలా గ్రామస్తులకు వైకుంఠ స్వర్ణరథం ఉపయోగపడుతుందని, వాహనంలో పార్థివ దేహం తీసుకపోయే సదుపాయంతోపాటు భగవద్గీత అలాపన చేసేందుకు మైకును సైతం ఏర్పాటు చేశామన్నారు అది తల్లిదండ్రులు లేనిదే మానవ జన్మ లేదు అందుకై మా తల్లి తండ్రుల పేరున ఈ వావనాన్ని గ్రామానికి ఇస్తున్నాని తెలియ జేశారు.వైకుంఠ స్వర్గ రథం వాహనం అందచేసిన వీరమల్ల రాజేశ్వరరావు ని గ్రామస్థులు అభినందించి దాతాను ఘనంఘా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్ రెడ్డి, వార్డు సభ్యులు పెదగోని రాజు, కావటి నాగరాజు,గువ్వా యాదలక్ష్మి, దర్శనాల రవి, పెండ్లి లావణ్యరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నోముల సాయిబాబా,కారోబార్ కొయ్యడ బిక్షపతి, రంగు శ్రీనివాస్ గౌడ్,బత్తిని మల్లేష్ గౌడ్,గ్రామ పెద్దలు పెండ్లీ సోమిరెడ్డి,వెంకట్ రెడ్డి,అరెల్ల సత్తయ్య, తాడూరి సత్తయ్య, సంకెళ్ల బుచ్చయ్య, పెంతల మహిపాల్,గౌనె యాదవ రెడ్డి, జీడికంటి శ్రీనివాస్, పేంతల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూన్ 23: సోన్ మండలంలోని మాదాపూర్ లో గల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం లోకల్ వెల్మల్ గ్రామంలో గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా టి జి బి నిర్మల్ బ్యాంక్ హబ్ మేనేజర్ శ్రీకాంత్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా హబ్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు నుండి రుణాలు తీసుకొని సక్రమంగా కట్టుకోవాలని, ప్రతి లావాదేవీలు బ్యాంక్ ద్వారా చేయాలన్నారు. అంతరం టి జి బి మాదాపూర్ బ్రాంచ్ మేనేజర్ రేఖ మాట్లాడుతూ మా బ్యాంకు ద్వారా రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని, గోల్డ్ లోన్ సౌకర్యం ఉంటుందని, ఎవరైనా బిజినెస్ చేసేవారు బిజినెస్ లోన్ కూడా తీసుకునే సదుపాయం మా బ్యాంకులో ఉంటుందని అన్నారు. ఒక్కరు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ఖాతాను తెరిచి, బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంజరి కవిత రాజేశ్వర్, ఫీల్డ్ ఆఫీసర్ మనోహర్, అకౌంటెంట్ శ్రీహిత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

అశ్వాపురం, జూన్ 23.(వాయిస్ టుడే న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని కళ్యాణపురం గ్రామం వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఇసంపల్లి లింగన్న(30) మృతి చెందాడు. మృతుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అశ్వాపురం బ్రాంచ్ లో అటెండర్ గా పని చేస్తున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. రోడ్డు ప్రమాదంపై ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని శుక్రవారం ఎంపీపీ ముత్తినేని సుజాత, వైస్ ఎంపీపీ కంచుగంట్ల వీరభద్రం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున రావు, యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# యువ ఉత్సవ్- భారత్ 2047 పోస్టర్‌ను విడుదల చేసిన అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి




భువనగిరి, జూన్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లాలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రు యువ కేంద్రం నల్గొండ ఆధ్వర్యంలో నిర్వహించే యువ ఉత్సవ్- భారత్ ఏ 2047 పోస్టర్ ను అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి ఆవిష్కరించారు. ఇందులో భాగంగా లోకల్ బాడీస్ యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా యువజన క్రీడల అధికారి కే ధనంజనేయులు నెహ్రూ యువ కేంద్ర నల్గొండ జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్ తో కలిసి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ యువతకు దేశభక్తి స్ఫూర్తిని,భారత స్వాతంత్ర్య పోరాటం విలువలను పునరుజ్జీవింపజేయుటకై జిల్లా స్థాయి యువ ఉత్సవ్- భారత్ ఏ 2047 అను కార్యక్రమం జూన్ నెల 24 న సి ఎస్ ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ బాలుర( ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా) భువనగిరి లో నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. భారత స్వాతంత్ర 75వ వార్షికోత్సవ వేడుకను ఉద్దేశించి యువ కళాకారులు, రచయితలు,ఫోటోగ్రాఫర్లు, వక్తలు మరియు సాంప్రదాయ కళాకారులు తమ ప్రతిభను వ్యక్తీకరించడానికి ఇది ఒక అమూల్యమైన అవకాశమని, ప్రతి ఈవెంట్‌కు మొదటి ద్వితీయ తృతీయ నగదు బహుమతులు,ప్రశంస పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.గోల్ ఆఫ్ డెవలప్డ్ ఇండియా అనే అంశంపై యంగ్ ఆర్టిస్ట్స్ టాలెంట్ హంట్- పెయింటింగ్, యువ రచయితల టాలెంట్ హంట్ -పద్యము, ఫోటోగ్రఫీ టాలెంట్ హంట్, డిక్లమేషన్(వక్తృత్వ) టాలెంట్ హంట్, కల్చరల్ ఫెస్టివల్- గ్రూప్ ఈవెంట్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని,యాదాద్రి భువనగిరి జిల్లాలో 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువతీ,యువకులు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా యువత అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా స్థాయి యువ ఉత్సవ్- భారత్ ఏ 2047 అను కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి కే ధనంజనేయులు, నెహ్రూ యువ కేంద్ర నల్గొండ అధికారి ప్రవీణ్ సింగ్, కొండా నాయక్, కార్యాలయ సిబ్బంది సిలువేరు సైదులు మురళి పాల్గొన్నారు.

## పూలే విగ్రహానికి స్థలం కేటాయించాలి




మంచిర్యాల జిల్లా జూన్ 23 (వాయిస్ టుడే) జిల్లా కేంద్రంలో ని బెల్లంపల్లి చౌరస్తాలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం ప్రతిష్టించుటకు వెంటనే స్థలాన్ని కేటాయించాలని తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ అన్నారు శుక్రవారం బీసీ జాగృతి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయించాలని ర్యాలీ నిర్వహించి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ కమిషనర్ కు వినతి పత్రాలు అందజేసిన స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు విగ్రహం ప్రతిష్టించడానికి స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

## డీఎస్పీగా పదోన్నతి పొందిన రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న జర్నలిస్టులు



జూబ్లీహిల్స్ జూన్ 23( వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో 2 సంవత్సరాల ఐదు నెలలుగా ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఎం రాజశేఖర్ రెడ్డికి డిఎస్పీగా ప్రమోషన్ వచ్చింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ప్రమోషన్లలో ఆయనకు ఈ అవకాశం కలిగింది. అయితే జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలను అరి కట్టడంలో సఫలమయ్యారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రిపోర్టర్లు ఎం డి. జమిల్, మొహిద్ భాషా లు ఆయన్ను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## తెలంగాణ రాష్ట్రం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రార్ధన మందిరాలకు ప్రత్యేక నిధులు

### - రాష్ట్ర హోం శాఖ మాత్యులు మహమూద్ అలీ

భువనగిరి, జూన్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్రం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రార్ధన మందిరాలకు ప్రత్యేక నిధులు ఇచ్చి దేవాలయాలు,మసీదులు,ఈద్గా, చర్చిలు అభివృద్ధి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కే దక్కిందని రాష్ట్ర మంత్రి మహమూద్ అలీ అన్నారు. శుక్రవారం భువనగిరిలో తెలంగాణ రాష్ట్ర హోమ్,రెవిన్యూ శాఖ మాత్యులు మహమూద్ అలీ,వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మసి ఉల్లా ఖాన్ లు భువనగిరి పట్టణానికి విచ్చేసి స్థానిక శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డిలతో కలిసి పట్టణంలోని చెరువు కట్ట సమీపంలో ఉన్న వక్ఫ్ బోర్డ్ స్థలం లో నూతన ఈద్గా కోసం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2014 తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ సర్వ మతాల అభివృద్ధి శాంతియుత వాతావరణం లో మైనార్టీల అభివృద్ధి కోసం అనేక పథకాలు రూపొందించారు.

తెలంగాణలో కబ్జాలకు గురవుతున్న భూములను పరిరక్షించాలని, ప్రత్యేక జీవో తీసుకువచ్చి వక్ఫ్ భూములను రక్షించిన ఘనత సీఎం కేసీఆర్ కె దక్కుతుందని ఆయన తెలియజేశారు. భువనగిరి పట్టణంలో కూడా కబ్జాకు గురైన భూమిని ముఖ్యమంత్రి హోమ్ శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్ల గానే ఈ భూమిపై రెవిన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఈ భూమిని రక్షించి మైనార్టీలకు కానుకగా ఇవ్వడం జరిగిందని, దీనికి మన ముఖ్యమంత్రికి హోమ్ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేస్తున్నానని ఆయన అన్నారు.



రాజపేట మండలం పారుపల్లి వాగు పై హై లెవెల్ బ్రిడ్జి (12 కోట్ల 60 లక్షల రూపాయలతో) నిర్మాణమునకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తదితరుల దృశ్యం. - భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



రాజపేట మండలం రేణిగుంట గ్రామంలో పద్మశాలి సంఘ భవనం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, ఎంపీపీ బాలమణి, జడ్పిటిసి గోపాల్,స్థానిక సర్పంచ్ భాగ్యమ్మ నర్సిరెడ్డి, అధికారులు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. - భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

# అభివృద్ధి పనులకు లేని నిధులు దశాబ్ది ఉత్సవాలకు ఎక్కడివి

### - టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

### చౌదరి గూడకు మంత్రి మల్లారెడ్డి వస్తే నిలదీయండి ప్రజలకు తోటకూర పిలుపు

మేడిపల్లి,జూన్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) :- ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అభివృద్ధిని పక్కన పెట్టిన ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడం సిగ్గు చేటని ఇలాంటి మంత్రి మల్లారెడ్డి మనకెందుకని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మండలం నారపల్లి - ఏదులాబాద్ బీటీ రోడ్డు పనుల్లో అలసత్వాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చౌదరిగూడ గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలో మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక సమస్యలు తాండవం చేస్తున్నాయని, నియోజకవర్గం నుంచి మల్లారెడ్డి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ నేటికీ నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికి,మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు ఎమ్మెల్యే నిధులనుంచి ఒక్క రూపాయి కేటాయించిన పాపాన పోలేదని ఇలాంటి మంత్రి మన నియోజకవర్గానికి అవసరమా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ప్రజలు అభివృద్ధి పనులు పూర్తికాక, సంక్షేమ పథకాలు అందగా అవస్థలు ప్రభుత్వం మాత్రం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృధా చేస్తుందని, అభివృద్ధి కార్యక్రమాలకు లేని నిధులు దశాబ్ది ఉత్సవాలకు ఎక్కడివన్నారు. నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి నిర్లక్ష్యం కారణంగానే ఘట్కేసర్ ఫ్లైఓవర్ పనులు, మేడ్చల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు, అండర్ పాస్ పనుల్లో జాప్యం,నారపల్లి - ఏదులాబాద్ రోడ్డు పనుల్లో జాప్యం జరుగుతుందని అసలు ప్రజలకు పనులు చేయకపోతే నీవు మంత్రిగా ఉండి ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగినట్లు గొప్పలు చెప్పుకునే బిఆర్ఎస్ నాయకులు, మీరు నిజంగా అభివృద్ధి చేస్తే వచ్చే ఎన్నికల్లో డబ్బులు పంచకుండా గెలిచి చూపించగలరా అని సవాలు విసిరారు. రానున్న ఐదు నెలల కాలాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాడుతూ అనునిత్యం ప్రజల్లో ఉండి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు దిశగా పనిచేయాలని ఆయన నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.




## తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి మెంబరుగా మంచే నర్సింలు

దుబ్బాక (వాయిస్ టుడే) జూన్ 23, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం శుక్రవారం రోజున లచ్చపేట మంచే నర్సింలు తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి మెంబరు గా వచ్చిన సందర్భంగా దేశాయి బీడీ కంపెనీ సెంటర్ దుబ్బాక ప్యాకింగ్ కార్మికులు మరియు భట్టి కార్మికులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది మరియు స్వీట్లు తినిపించి సంబరాలు చేసుకున్నారు. కార్మిక నాయకునిగా దాదాపు 20 సంవత్సరాలు కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు పనిచేస్తూ గౌరవ ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రులు హరీష్ రావు గారి సూచనలు సలహాలు తీసుకుంటూ కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న అన్న నరసన్న. ఇటువంటి ఎన్నో భవిష్యత్తులో పదవులు ఆశించాలని కార్మిక వర్గానికి ఎన్నో సేవలు చేయాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో ప్యాకింగ్ కార్మికులు తడక భాస్కర్. బైరగోని రమేష్. వడ్లకొండ నాగరాజు.తడక సుధాకర్. కులాసా రాజు బట్టి కార్మికులు బైరగోని వెంకటస్వామి మొదలగు వారు కార్మికులు పాల్గొన్నారు..

## రైతులకు విత్తనాలు, పురుగుమందుల కొనుగోలుకై పెట్టుబడి కింద రైతు బంధు పథకం

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి



భువనగిరి, జూన్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి):- రైతులు విత్తనాలు ఎరువులు పురుగు మందులు కొనుగోలు చేయుటకు పెట్టుబడి సహాయం కింద తెలంగాణ ప్రభుత్వము రైతుబంధు పథకము,వానాకాలం 2023 రైతుల బ్యాంక్ అకౌంట్ వివరాలు నమోదు చేయడానికి వ్యవసాయ శాఖ అనుమతి ఇచ్చినదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ కొత్తగా పట్టేదారు పాస్ బుక్క్ పొందిన రైతులు 18 జూన్ 2023 వరకు పాస్బుక్కులు పొందిన రైతులు వారి వారి పట్టాదారు పాస్ పుస్తకము, బ్యాంకు ఎకౌంటు మొదటి పేజీ జిరాక్స్ ప్రతులను సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారికి రైతు వేదికలలో ఇచ్చి రైతుబంధు సహాయమును పొందగలరని ఆమె వివరించారు. దీనికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ఆధార్ జిరాక్స్ బ్యాంక్ ఖాతా మొదటి పేజీ మొబైల్ నెంబర్ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయగలరని, మన జిల్లాలో కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకం పొందిన రైతులు 12 666, ఇంతకుముందు రైతుబంధు పథకం లబ్ధి పొందిన రైతులు రెండు లక్షల 54 వేల పదిమంది,వీరు బ్యాంక్ అకౌంట్ చేంజ్ కరెక్షన్ చేపించుకోవాలనుకున్నా, ఇదివరకే పట్టాదారు పాస్ పుస్తకం పొంది బ్యాంక్ ఎకౌంటు ఐఎఫ్ఎస్సి కోడ్ నెంబరు ఇవ్వని,రైతులు ఇప్పుడు వారి బ్యాంకు ఎకౌంటు పట్టదా పాస్ పుస్తకము సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందించగలరని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## పితార ప్యాకెట్స్‌తో ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవు

### దేశాయ్ బీడీ కంపెనీ ధర్మారం సెంటర్ మేనేజర్ కల్పేష్ పూరి



దుబ్బాక (వాయిస్ టుడే ):జూన్ 23, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని పితార ప్యాకెట్స్‌తో ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని వేసే బీడీ కంపెనీ సెంటర్ మేనేజర్ కల్పేష్ పూరి అన్నారు. కొన్ని సంఘాలు పనిగట్టుకొని. కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. సిద్దిపేట జిల్లా ధర్మారంలో దేశాయ్ బీడీ కంపెనీ మేనేజర్ టేకదారులతో కలసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న తుమ్మ శంకర్ అసలు మీరాపూర్ గ్రామంలో లేబర్ మీటింగ్ పెట్టి అబద్ధం ప్రచారం చేస్తుండు కొంతమంది యూనియన్ల పేరుతో స్వలాభం కోసం బీడీ కంపెనీలపై, సితార కంపెనీ గత పది సంవత్సరాల నుంచి ఆరు రాష్ట్రాల్లో కొనసాగుతున్నదని, తెలంగాణ రాష్ట్రంలో కూడా అదే విధంగా నడిపించేందుకు ముందుకు వస్తే కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాపోయారు. దుబ్బాక ప్రాంతంలో బీడీ పారిశ్రమపై ఆధారపడి జీవనం సాగించేవారు ఎక్కువ ఉంటారని ఇలాంటి కంపెనీలను ఇక్కడి ప్రాంతంలో నిర్మించినట్లయితే అనేకమందికి పని దొరుకుతుందన్నారు. అంతేకాకుండా చిప్స్, కురుకురే, పప్పులు, ప్యాకెట్ ,లు తింటే చిన్నపిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తాయని చెప్పడం అంత అబద్ధం అన్నారు. ఇవి కేవలం ట్రాయల్ మాత్రమే ఇవ్వడం జరిగిందని ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు పాల్గొన్నారు.




## కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలి

జూబ్లీహిల్స్ జూన్ 23 (వాయిస్ టుడే): శ్రీనగర్ కాలనీ లోని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాలయాలలో కాంట్రాక్ట్ పద్ధత్తిలో పనిచేస్తున్న రెండు వేల మంది ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ఇంటి ముందు కాంట్రాక్టు ఉద్యోగులు నిరసన తెలిపారు. గతంలో మంత్రి దృష్టికి సమస్యను తీసుకుపోగా త్వరలో సబ్ కమిటీని ఏర్పాటు చేసి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే తామంతా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేయడం ఖాయమని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చిర్ర రాజు గౌడ్ తెలంగాణ స్టేట్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ వైస్ చైర్మన్లు పాల్గొన్నారు.